# మెరిగే ముక్క...

— మల్లిక్

ఆ రోజు కాలేజి వార్షికోత్సవం! .... కాలేజీ ఆడిటోరియమ్ అంతా విద్యార్థినీ, విద్యార్థులతో కళ కళలాడుతూంది. ప్రతి ఒక్కరూ అలంకరణ విషయంలో శ్రద్ధ చూపినట్లు కనిపిస్తూంది-ఎంతైనా కోఎడ్యుకేషన్ కాలేజీ గదా మరి.

అంతవరకూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శింప బడినాయి. ఔత్సాహికు లయిన అధ్యాపకులు కొందరు తాము కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తానికి కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. కార్యక్రమం చివరి అంశంగా అంతకుముందు కొన్నిరోజులక్రితం వివిధరంగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలిచిన వారికి బహుమతి ప్రదానం మొదలయింది. కాలేజీ ప్రిన్సిపాల్ గారు బహుమతి ప్రదానం చేస్తున్నారు.

గెలుపొందిన వారు వేదిక మీదికి వచ్చి బహుమతులు అందుకుంటున్నారు.

"వక్తృత్వపు పోటీలో ప్రథమ బహుమతి పొందిన మాధవని వేదిక మీదికి వచ్చి బహుమతిని గ్రహించవలసిందిగా కోరుతున్నాము."

మైక్ లోంచి అనౌన్స్ మెంటు వినిపించింది. మాధవ్ రొమ్ము విరుచుకుంటూ వేదికమీదికి వెళ్ళి బహుమతి అందుకున్నాడు. ఆడిటోరియమ్ చప్పట్లతో మారుమ్రోగింది.

సుధ కళ్ళలోని ఆనంద బాష్పాలు విద్యుద్దీపాల కాంతిలో తళుక్కుమన్నాయి. సుధ మాధవ్ క్లాస్‌మేట్.

బహుమతి ప్రదానం కూడా అయిపోయింది. అందరూ ఆడిటోరియమ్‌లోంచి బయటపడ్డారు. మాధవ్‌ని చాలామంది అభినందనలు తెలిపారు.

అందరూ ఎవరిళ్ళకు వారు వెళ్ళిపోయారు. మాధవ్, భాస్కర్ ఇద్దరూ ఒకే వీధిలో ఉంటారు. ఇద్దరూ కలిసి యింటికి బయలుదేరారు.

"డిబేట్ కాంపిటీషన్స్ జరిగినరోజే నాకు తెలుసు మాధవ్...ఫస్టుప్రయిజ్ నీకువస్తుందని. నిజంగా చాలా బాగా స్పీచ్ ఇచ్చావు సుమా!" .... అన్నాడు భాస్కర్ మాధవ్‌ని ఉద్దేశించి.

మాధవ్ పొంగిపోయాడు సిగరెట్టు వైపు ఓ సారి చూసి, వేలుతో దాన్నికొట్టి బూడిద దులిపి నోటికి చేర్చి ఒకదమ్ములాగాడు.

"నిజంగా నువ్వన్నట్టు వితంతువివాహాలు విరివిగా జరగాలిరా మాధవ్!" మళ్ళీ అనే అన్నాడు భాస్కర్.

"అవునవును"

మాధవ్ తలూపాడు. ఒకసారి గట్టిగా సిగరెట్టు దమ్ములాగి విలాసంగా గాలిలోకి పొగ వదిలాడు.

"నీ స్పీచ్ విన్నప్పటినుండీ నాకేమని పిస్తుందో తెలుసా?"

మాధవ్ వైపు చూశాడు భాస్కర్.

"ఏమని పిస్తుంది?

"పెళ్ళంటూ చేసుకుంటే వితంతువునే చేసుకోవాలనిపిస్తుంది .... అంత చక్కగా వక్తృత్వపు పోటీల్లో ఉపన్యసించావురా నువ్వు"

మాధవ్ ఒకసారి గర్వంగా తన చేతిలోని వెండికప్పును చూశాడు.

"నిజంగా మనం ఎంత మూర్ఖులం కదూ భాస్కర్! వీరేశలింగం పంతులుగార్ని

సంఘసంస్కర్త మహాపురుషుడిగా గౌర విస్తాం పూజిస్తాం ఆయన శిలావిగ్రహాలను ప్రతిష్ఠిస్తాం కాని ఆయన చూపిన మార్గంలో పోవడానికి సందేహిస్తాం అసలు ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తేనే ఆయనకు మనం నిజమైన గౌరవం యిచ్చినట్టు అంతేగాని ఆయన శిలావిగ్రహాలు ప్రతిష్ఠిస్తే కాదు"

మాధవ్ చాలా సీరియస్‌గా భాస్కర్‌తో ఏమేమో అంటున్నాడు భాస్కర్ మౌనంగా వింటున్నాడు

"అసలు నాకు అవకాశం అంటూ వస్తే వితంతువునే పెళ్ళాడు తాను"

"అవకాశం రావడం అంటే ?"

భాస్కర్ మాధవ్ ముఖంలోకి చూశాడు

సిగరెట్టు చుర్రుమని చేతికిచురక పెట్టింది తిట్టుకుంటూ దూరంగా విసిరి కొట్టాడు మాధవ్

అవకాశం అంటే ఏమిటని కదూ నువ్వడిగావ్ ? ముందుగా నాకు ఒక వితంతువు తారసపడాలి - ఆమైన నా కంటే మరీ వయసు మీరి పోయిందై ఉండకూడదు నాతో వరి సమానమైన వయసైనా పరవాలేదు నేను ఆమెను వివాహం చేసుకోవాలని యిష్టపడినా అందుకు ఆమె కూడా సమ్మతించాలి - తరువాతనేకదా వివాహం! . అసలు మొట్టమొదటికే వితంతువు తారస పడకపోతే నేను మాత్రం ఏం చెయ్యగలను - ఎంత ఆదర్శాలు ఉంటే మాత్రం ?"

"అంటే నువ్వన్నట్లు అన్నీ కలిసొస్తే వివాహం చేసుకుంటావన్న మాట ?"

భాస్కర్ సూటి ప్రశ్న వేశాడు

"ఒకప్పుడైతే చేసుకునే వాడిని కాని ఇప్పుడా అవకాశం నాకు లేదు భాస్కర్"

మాధవ్ నవ్వాడు

"ఏం ? ఎందుకని ?"

"నేనూ సుధా ప్రేమించుకున్నాం కదా? . మేమిద్దరం పెళ్ళిచేసుకుంటాం . మరి

# సమత కొరకు

—అవనిగడ్డ సూర్యప్రకాష్

యువకులం . నవ
యువకులం
న్యాయానికి
ధర్మానికి
ప్రతిరూపులం—
భవిత కొరకు
శ్రమిస్తాం
సమత కొరకు
గమిస్తాం
పామరతను
రూపు మాపి
ప్రగతి దారి
సాగుతాం—
నిరుద్యోగ
నిర్మూలన
మా ధ్యేయం
మా గమ్యం
ధనిక పేద
వైషమ్యం
ఛేదిస్తాం !
దురాశపరుల
అరాచకం
కాల్చి కూల్చి వేస్తాం
దోపిడి దౌర్జన్యాలను
మొదలంటా
పెకలిస్తాం !
అధికధరల
అగాధాన్ని
సమూలంగ
పూడ్చేతాం
స్వార్థానికి
గోరీకట్టి
"సమత కొరకు"
పోరుతాం—

వితంతు వివాహం నా విషయంలో ఇంకెలా సాధ్యం ?"

భాస్కర్ తలపంకించాడు.

"నా విషయంలో ఎలానూ కాదు ... కనీసం నువ్వైనా ఈ మంచిపనిని సాధించు" అన్నాడు మాధవ్.

భాస్కర్ మౌనముద్ర దాల్చాడు ఇద్దరూ కాస్సేపు అలానే మౌనంగా నడిచారు. మాధవ్ మధ్య మధ్య వెన్నెల వెలుగులో వెండి కప్పును తనివి తీర చూచుకుంటున్నాడు.

ముందు భాస్కర్ యిల్లువచ్చేసింది.

"ఇంక ఉంటానురా మాధవ్ !" భాస్కర్ మాధవ్ దగ్గర శలవు తీసుకున్నాడు

మాధవ్ యింటివైపు త్వర త్వరగా నడిచాడు.

* * *

"సుధా ! ... ఇంకా ఇలా దోబూచులెందుకు ?.... మనం పెళ్ళి చేసుకుందాం... మా అమ్మా నాన్నలకు ఈ వేళ రాత్రే మన గురించి చెప్పేస్తాను .... ఏమంటావ్ ?" మాధవ్ ప్రశ్నార్థకంగా సుధ వంక చూశాడు.

సుధ ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకం పేజీలు త్రిప్పుతూ పరధ్యానంగా పుస్తకంలోని కాంపౌడ్స్ పిక్చర్స్ చూస్తూంది. పార్కులో దూరంగా చేసే పిల్లల అల్లరి మెల్ల మెల్లగా గాలిలో తేలి ఇద్దరి చెవులకూ సోకుతూంది.

"ఏం సుధా ! నీ అభిప్రాయం ఏమిటి ?" మాధవ్ తిరిగి ప్రశ్నించాడు.

సుధ తల ఎత్తి మాధవ్ ముఖంలోకి చూసింది.

ఇన్నాళ్లూ నీ దగ్గర ఒక విషయందాచాను మాధవ్."

మాధవ్ కనుబొమలు చిట్లించి సుధవైపు చూశాడు.

"నీ దగ్గర ఈ విషయాన్ని దాచినందుకు నన్ను క్షమించు. నీలాంటి వ్యక్తికి తెలియజేయకపోవడం నిజంగా నాతప్పే !"

"ఇంతకీ ఆ విషయం ఏమిటి ?"

"నేను వితంతువుని !" సుధ మాధవ్ కళ్ళల్లోకి సూటిగా చూసింది.

మాధవ్ ఉలిక్కిపడ్డాడు. తన చెవులను తానే నమ్మలేకపోయాడు.

"ఏమిటీ ?"

"నేను వితంతువుని "

తల వొంచుకుంది సుధ.

మళ్ళీ అవేమాటలు వినబడ్డాయి. తన చెవులు మోసం చెయ్యడంలేదుకదా. మాధవ్ అయోమయ స్థితిలో పడిపోయాడు

"మరి .... మరి నువ్వు బొట్టూ ?.... గాజులూ ?...." అంటూ గొణిగాడు.

"అన్నీ తెలిసిన నువ్వే ఇలా అడుగుతావేం మాధవ్ ?.... నాకు పదహారేళ్ళప్పుడు నేను స్కూల్ ఫైనల్ పాసయ్యాక పెళ్ళయింది. మా వారి చదువుకూడా అప్పుడు పూర్తవ్వలేదు. అప్పుడాయన యమ్ బి బి. యస్. చదువుతున్నారు రెండు సంవత్సరాలు మా కాపురం బాగానే సాగింది. ఒకనాడు అనుకోని విధంగా ఆయన యాక్సిడెంటులో చనిపోయారు. అప్పటికి నాకుపద్దెనిమిదేళ్ళు... ఆ పద్దెనిమిదేళ్ళకే నా జీవితం అయిపోయినట్టేనా ?....నాకూ ఆశలుండవా ? .... నేను చిన్నదాన్నేగా?...మగవాళ్ళు పెళ్ళాం చచ్చిపోతే పిల్లలున్నా, నలభైఏళ్ళ వయసున్నా రెండవపెళ్ళి చేసుకుంటారే .... మరి చిన్నదాన్ని....నాకు ఆశలుండవా మాధవ్ ?"

సుధ కళ్లు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. మాధవ్‌కి ఆ పరిస్థితి చాల ఇబ్బందిని కలిగించింది.


"చెప్పు మాధవ్ ?"

సుధ వెక్కుతూంది.

"నువ్వు చెప్పేది నిజమే సుధా!...నేనూ ఒప్పుకుంటాను .... నిన్ను చూస్తుంటే నా

# 22. రాలే జుట్టు

## ఆరోగ్య నిధి



డా॥ ఎన్. ఆంజనేయులు

నేటి యువతరంలో - ముఖ్యంగా యువతులలో జుట్టు రాలిపోతుందన్న బెంగ ఎక్కువగా కనిపిస్తుంది. దానికి తగ్గట్టు రాలుతున్న జుట్టును అరికట్టటానికి, వున్నజుట్టును పెంచటానికి చాలా తల నూనెలు తయారవుతున్నాయి వినియోగింపబడుతున్నాయి శాస్త్రరీత్యా ఆలోచిస్తే ఈ నూనెలు రాలుతున్న జుట్టును ఏ విధంగానూ ఆపలేవు. శరీరంలో మాంసకృత్తులు, అమినో ఆసిడ్సు లోపిస్తే జుట్టు రాలిపోవటం ప్రారంభమవుతుంది. వెంట్రుకలు మృదువుగా, ధృడంగా వుండాలంటే అమినో ఆసిడ్స్ తగిన మోతాదులో వుండాలి మనం తీసుకునే ఆహారంలో. జుట్టు రాలటం మొదలయితే కేవలం తలకు వివిధ రకాల నూనెలు మర్ధించుకోవటం వ్యర్థమే అవుతుంది. అమినో ఆసిడ్స్ ఎక్కువగా వుండే మాంసకృత్తులు తీసుకుంటే జుట్టు రాలకుండా కాపాడుకోవచ్చు. మన ముందు తరంవారికి అసలీ బెంగలేదు. అప్పుడు యిన్ని తలనూనెలూ లేవు. స్వచ్ఛమయిన కొబ్బరినూనె వుపయోగిస్తే వెంట్రుకలకు బిగుసుతనం వస్తుంది. మొదటనుండి మార్పులేకుండా కొబ్బరి నూనె వాడినట్టయితే వెంట్రుకలు రాలే ప్రమాదంరాదు. ఇకపైనా ఎక్కువ వాసన వెదజల్లే నూనెలు వాడటం మానుకొనటం సర్వదా వుత్తమం.

మరొకమాట. చుండ్రువ్యాధి వున్నవాళ్లు వుపయోగించిన దువ్వెన మరొకరు వుపయోగించకూడదు. దీనివల్ల కూడా వెంట్రుకలు రాలిపోతుంటాయి.

---

గుండె తరుక్కుపోతూంది...."

మాధవ్ సానుభూతి వాక్యాలు పలుకుతున్నాడు. సుధ కన్నీళ్లు చెంగుతో ఒత్తుకుంది.

"నాకు తెలుసు మాధవ్ ... నువ్వు నా స్థితి అర్థం చేసుకోగలవు ... అందుకే ఈ విషయం నీకు చెప్పాను నీ సానుభూతి వాక్యాలు నా హృదయానికి ఊరటను కలిగిస్తున్నాయి.

"కాని సుధా !... మన పెళ్లి గురించి కాస్త ఆలోచించాల్సి ఉంది"

సుధ దెబ్బతిన్నట్టు మాధవ్ వైపు చూసింది.

"అదేమిటి మాధవ్ !!"

"అవును సుధా! నాకు అమ్మ, నాన్న వున్నారు. సంప్రదాయాలు వున్నాయి. అంతే కాకుండా నాకు పెళ్ళికావలసిన చెల్లెలువుంది_ ముఖ్యంగా మనచుట్టూ సంఘం వుంది. మరి

ఆలోచించుకోవద్దూ ?"

"నిజమే మాధవ్! ఆలోచించాలి కాని ఆలోచించకుండా నేను చాలా తప్పు పని చేశాను. అనవసరంగా ఆశలు పెంచుకున్నాను. పోనీలే మాధవ్! నీకు యిబ్బంది కలిగేపని నా కోసం ఏమీ చెయ్యొద్దు."

"అదికాదు సుధా! నేను చెప్పేది నువ్వు అర్థం చేసుకోవడం లేదు"

"అర్థం అయింది. ఇక నుండి అనవసరంగా ఆశలు పెంచుకోనులే. నా మనసులోనే ఆశలను సమాధి చేస్తాను."

సుధ గంభీరంగా లేచి నిలబడింది. మాధవ్ కూడా యాంత్రికంగా లేచి నిలబడ్డాడు. ఇద్దరూ పార్కు బయటకు మౌనంగా నడిచారు.

* * *

ఇంట్లో వరండాలో కూర్చుని ఏదో సీరియస్‌గా రాస్తున్నాడు మాధవ్.

"ఏమిట్రా మాధవ్!" ... ప్రొద్దున్నే ఏమిటో రాస్తున్నావ్! .... వ్యాసమా! .... కథా! !...." గేట్లోంచి లోపలికి పెద్ద పెద్ద అంగలేస్తూ అన్నాడు భాస్కర్.

మాధవ్ రాస్తున్న కాగితాల్ని అక్కడున్న ఒక పుస్తకం పేజీల మధ్య పెట్టేశాడు.

"అబ్బే:....ఏమీ లేదురా భాస్కర్ .... ఊరికెనే...." గొణిగాడు.

భాస్కర్ నవ్వాడు.

"సరేగాని....ఏమిటిలా ప్రొద్దున్నే ఊడిపడ్డావ్ ?"

"నా మ్యారేజ్ ఇన్విటేషన్ ఇద్దామని వచ్చాను."

"మ్యారేజ్!" ఆశ్చర్యపోయాడు మాధవ్.

"మ్యారేజ్ అంటే అంత ఆశ్చర్యపడతావేం?" నాతో మాట మాత్రం చెప్పకుండా యింత హఠాత్తుగా పెళ్ళి చేసుకోడానికి నిశ్చయించుకుని ఏకంగా శుభలేఖతోనే నా దగ్గరికి వస్తే ఆశ్చర్యం వెయ్యదూ!.... ఇంతకీ ఏ వూరి సంబంధం?"

"తినబోతూ రుచులడగడం ఎందుకూ?"

భాస్కర్ తన చేతిలోని ఆహ్వానపత్రికల కట్టలోంచి ఒకటి తీసి మాధవ్‌కి ఇచ్చాడు.

ఆ పెళ్ళి పత్రికను చూసి మాధవ్ భూతాన్ని చూసినట్టుగా అదిరి పడ్డాడు. సుధ! .... సుధ! .... అంటూ గొణుక్కున్నాడు.

భాస్కర్ మాధవ్ ముఖంలో మారే రంగుల్ని చూస్తూ నిలబడ్డాడు.

"ఒరేయ్ భాస్కర్ ... ఈ మధ్య సుధతో నువ్వు చనువుగా తిరగడం చూసి నీకో విషయం చెప్పాలని అనుకున్నాను.... అంతలోనే ...." మాధవ్ ఏదో చెప్పబోయాడు.

మాధవ్ మాటల్ని మధ్యలోనే తుంచేశాడు భాస్కర్.

"నా కంతా తెలుసు మాధవ్!"

"అది కాదురా .... సుధ గురించి నీకో విషయం ...." ఏదో చెప్పడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు మాధవ్

"నా కంతా తెలుసు మాధవ్... నువ్వు, సుధ ఆఖరి సారిగా పార్కుకి వెళ్లినప్పుడు జరిగిన సంగతంతా సుధ నాకు చెప్పింది"

భాస్కర్ పాలిపోయిన మాధవ్ ముఖంలోకి చూశాడు.

"అయితే... అయితే .... నీకు అంతా తెలుసన్నమాట!"

భాస్కర్ చిరునవ్వు నవ్వాడు.

"నేనింకా చాలమందికి ఇన్విటేషన్స్ ఇవ్వాలి.... నువ్వు తప్పకుండా మా పెళ్ళికి రావాలి ... మరి నే వస్తాను"

భాస్కర్ విస విస గేట్లోంచి బయటకు వెళ్ళిపోయాడు.

మాధవ నిశ్చేష్టుడై పోయాడు. ఎక్కడో ఓమూల గుండెలో బాధ తెలుస్తూంది.

మాధవ్ పుస్తకం మధ్యలోంచి తను భాస్కర్ రాకకు ముందు రాస్తున్న కాగితాలు తీసి ముక్కలు ముక్కలుగా చింపేశాడు. ★